నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 07 జనవరి 2025 | పేజీలు 8

# శ్రీశైలంలో చిరుత పులి సంచారం

➡ భయాందోళన వ్యక్తం చేస్తున్న భక్తులు, స్థానిక ప్రజలు



శ్రీశైలంలో ఓ గృహంలోకి ప్రవేశించిన చిరుత

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలంలో చిరుత పులి సంచారం మరోసారి కలకలం రేపింది.పాతాళ గంగమెట్ల మార్గంలోని పూజారి సత్యనారాయణ ఇంట్లోకి ఆదివారం అర్ధరాత్రి చిరుత ప్రవేశించి కొద్దిసేపు తిరిగి వెళ్ళిపోయింది.సీసీ కెమెరాలలో రికార్డైన దృశ్యాలను ఉదయం చూసి వారు షాక్ అయ్యారు.గత కొద్ది నెలలుగా శ్రీశైలం పరిసరాల్లో చిరుత పులి సంచారం కలకలం రేపుతోంది.అటవీ శాఖ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు,భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

మిగతా 2లో

## జూనియర్ కళాశాలలో సక్రమంగా

# మధ్యాహ్న భోజనం అమలయ్యేనా..?

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 4వ తేదిన ప్రభుత్వ కళాశాలలో డోక్క సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.అందులో భాగంగా హొళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా ప్రభుత్వా అధికారులతో,వివిధ పార్టీ నాయకులతో సభలు సమావేశాలను నిర్వహించి ఆర్భాటంగా భోజన పథకాన్ని ప్రారంభించారు.ఆయితే కళాశాలలో వంటలను వండకుండా

మిగతా 2లో

- కళాశాలలో అట్టహాసంగా ప్రారంభించిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం
- వంట వండేది హైస్కూల్‌లో .. విద్యార్థులకు వడ్డించేది కళాశాలలో ..
- పక్కింటి భోజనం కన్నా స్వంత ఇంటి భోజనం మిన్నా..
- హైస్కూల్‌లో వంట ఎలా వండుతున్నారని పర్యవేక్షించని కళాశాల ప్రిన్సిపాల్



విద్యార్థులకు భోజనాన్ని వడ్డిస్తున్న ప్రిన్సిపాల్ ప్రవీణ




హొళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇదే

- రూ.50 కోట్లతో రింగురోడ్డు నిర్మాణం
- బనగానపల్లె రింగు రోడ్డుకు మంత్రి బిసి భూమి పూజ
- రాష్ట్ర రోడ్డు,భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణ ప్రజల చిరకాల కళ అయిన రింగు రోడ్డును ఏడాదిన్నర కాలంలో పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు బనగానపల్లె పట్టణం పాణ్యం రోడ్డు వద్ద 50కోట్లతో చేపడుతున్న బనగానపల్లె రింగురోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బనగానపల్లె రింగు రోడ్డును 15కిలోమీటర్లకు పైగా నిర్మిస్తున్నామని అన్నారు. నేషనల్ హైవే అథారిటి పరిధిలో 4.5కిలోమీటర్లు, ఆర్.అండ్.బి శాఖ పరిధిలో 11 కిలోమీటర్ల మేర నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే భూ సేకరణ దాదాపుగా పూర్తి అయ్యిందని ఇంకా సేకరించాల్సిన కొంత భాగానికి ఆర్థిక శాఖ

మిగతా 2లో

## ఏడాదిన్నర కాలంలో

# పనులు పూర్తి చేస్తాం..



భూమి పూజ చేస్తున్న మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి

## ఈనెల 11 నుంచి శ్రీశైలంలో

# మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

◆ శ్రీశైల దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకొని ఈనెల 11వతేదీ నుండి 17వ తేదీవరకు శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో ఏం.శ్రీనివాసరావు తెలిపారు. పంచాహ్నిక దీక్షతో ఏడు రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 17వ తేదీన ముగియనున్నాయి.సంప్రదాయాన్ని అనుసరించి శ్రీ మల్లికార్జున స్వామివారికి ఏటా రెండుసార్లు మకర సంక్రమణం సందర్భంగా సంక్రాంతి బ్రహ్మోత్సవాలు, మహా శివరాత్రి సందర్భంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు.

**బ్రహ్మోత్సవ కార్యక్రమాలు :** ఈ బ్రహ్మోత్సవాల ప్రారంభంగా 11న ఉదయం 8.45 గంటలకు శ్రీస్వామివారి యాగశాల ప్రవేశ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అనంతరం లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములుబ్రహ్మోత్సవ సంకల్పాన్ని పఠిస్తారు.

మిగతా 2లో



వికలాంగుల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను

# త్వరితగతిన పరిష్కరించాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.పీజీఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ ఇంకా ఎటు టూ

మిగతా 2లో

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై

# శ్రద్ధ పెట్టండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.

మిగతా 2లో




ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

# శ్రీశైలంలో చిరుత పులి సంచారం

(మొదటి పేజీ తరువాయి)

**సున్నిపెంట,లింగాలగట్టులో :** సున్నిపెంట శివారు ప్రాంతాల కూడా రాత్రి వేళలో చిరుత పులి సంచారం స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తుంది. చీకటి పడితే చాలు గ్రామ శివారులోని ఏదో ఒక ప్రాంతాల్లో చిరుత సంచారం కనిపిస్తుంది కుక్కలను ఎత్తుకున్నందుకే చిరుత సంచరిస్తున్నట్లు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు.అలాగే శ్రీశైలం డ్యామ్ దిగువన గల లింగాలగట్టు మత్స్యకార బోయ క్యాంపు నందు చిరుత నిత్యం సంచరించటంతో మత్స్యకారులు జీవనోపాధి నిమిత్తమై చేపలు వేటకెళ్ళేందుకు కూడా జంకుతున్నారు.ఏది ఏమైనా అప్పటికి శ్రీశైలం మండలంలో చిరుత పులుల సంచారం కలకలం రేపుతోంది.ఏదైనా ప్రాణ నష్టం జరగకముందే అటవీశాఖ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు ఈమేరకు గిరిజన సంఘంనాయకులు రేంజర్‌సుభాష్‌ను కలిసివినతిపత్రం సమర్పించారు.

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

వ్యూ ఆప్షన్‌లో 53పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సర్వే శాఖకు సంబంధించి లాగిన్‌లో వచ్చి అర్జీలను ఇంకా చూడాలేదన్నారు. సీఎంవో ఫిర్యాదులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జేసీ బి.వన్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్‌వో వెంకటనారాయన, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై శ్రద్ధ పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వీకరించిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలన్నారు.జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ మాట్లాడుతూ బండి ఆత్మకూరు, పాములపాడు, జూపాడుబంగ్లా, బనగానపల్లె, సంజామల మండలాల్లో పెండింగ్‌లో ఉన్న ఫ్రీ హోల్డ్ భూముల డేటాను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని ఆర్డీవో, సంబంధిత తహశీల్దార్లను ఆదేశించారు. 170 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

## ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేయాలి



విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేస్తున్న కౌన్సిలర్ తమీమ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఉర్దూ భాషాభివృద్ధికి కృషి చేయాలని ఆల్‌మదాద్ ఫౌండేషన్ ఛైర్మన్ ఆకుమళ్ళ రహీం పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని ఛాంద్‌బాడ భారతి పాఠశాలలో ఆల్ మదాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ భాష కోర్సు పూర్తి చేసిన విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికేట్ల పంపిణీ స్కూల్ కరస్పాండెంట్ రాహేలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు కౌన్సిలర్ తమీమ్ హాజరై విద్యార్థులకు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. తమీమ్ మాట్లాడుతూ ఆల్ మదాద్ ఫౌండేషన్ ఛైర్మన్ రహీం ఉర్దూ భాషా అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని, ఆయన చేసిన కృషి అభినందనీయమని అన్నారు. భారతీయ భాషల్లో ఉర్దూ ఒక భాష అని అన్నారు. ఉర్దూ విద్యార్థులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. భారతీ స్కూల్ కరస్పాండెంట్ రాహేలమ్మ మాట్లాడుతూ తమ స్కూల్‌లో విద్యార్థులకు ఉర్దూ కోర్సు నేర్పించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఉర్దూ భాష అభివృద్ధి కోసం రహీం సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఇన్‌చార్జి రహెంతుల్లా, ఫ్యాకెల్టీ మజీద్, తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డు కాలనీ నివాసితుల స్థలాలకు భద్రత



స్థలాల భద్రత ఉత్తర్వుల ప్రతులను అందజేస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** హౌసింగ్ బోర్డు కాలనీలోని నివాసితుల స్థలాల భద్రతకు భరోసా కల్పిస్తూ జిల్లా కలెక్టర్ రాజకుమారి ఉత్తర్వుల ప్రతులను పంపిణీ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ ఎస్‌లో భాగంగా నంద్యాల పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ నివాసుల స్థలాల భద్రత ఉత్తర్వుల ప్రతులను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ హౌసింగ్ బోర్డులోని సర్వే నెంబర్లు 2317, 2319, 2320, 2315, 2313లలోని 49,40 ఎకరాలలోని 537 ప్లాట్‌కు సంబంధించిన ప్లాట్లకు హౌసింగ్ బోర్డు నంబర్లు వేసుకుని భూ ఆక్రమణదారులు విక్రయాలు జరిపారన్నారు. ఇందుకు సంబంధించి వార్తాపత్రికలలో ప్రతికూల వార్తలు రావడంతో హౌసింగ్ బోర్డు కాలనీలోని సర్వే నంబర్లను నిషేధిత జాబితాలో ఉంచారన్నారు. వీటన్నింటిని సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, మండల తహశీల్దార్ నుంచి రికార్డులు తెప్పించుకుని సమగ్ర విచారణ జరిపి కలెక్టరేట్‌లోని సెక్షన్ సూపరింటెండెంట్, సిబ్బంది, జాయింట్ కలెక్టర్ ప్రతిపాదనల మేరకు సంబంధిత కాలనీ వాసులకు నిషేదిత జాబితా నుంచి తొలగిస్త తదుపరి రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించుకొనేందుకు ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ఏడాదిన్నర కాలంలో పనులు పూర్తి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)



భూమి పూజ చేస్తున్న మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి

నుండి 5కోట్ల క్లెయిరెన్స్ అవుతుందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశిస్సులతో ఆర్.అండ్.బి అధికారుల సహకారంతో నూతన రింగురోడ్డు ప్రాజెక్టును ఏడాదిన్నరలో పూర్తి చేసి బనగానపల్లెకు మాత్రమే కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి కూడా రింగు రోడ్డును అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో ఆర్.అండ్.బి శాఖను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మంత్రి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుంతల రహదారులే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా 861కోట్లతో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఇప్పటి వరకు 50శాతానికి పైగా గుంతలు పూడ్చే పనులు పూర్తి చేశామని తెలిపారు. అకాల వర్షాలు, తుఫాన్ల వల్ల 7జిల్లాల్లో పూర్తి చేయలేని పనులను ఇప్పుడు వేగవంతం చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు జనవరి నెలాఖరు నుంచి రాష్ట్రాన్ని గుంతల రహితంగా తీర్చిదిద్దుతామని మంత్రి స్పష్టం చేశారు. త్వరలోనే పిపిపి విధానంలో 3000కిలోమీటర్ల రహదారుల నిర్మాణం చేపడతామని ఇప్పటికే అంచనా వ్యయంపై ఓ ఏజెన్సీని నియమించినట్లు తెలిపారు. అలాగే కొత్తగా చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డితోపాటు ఉన్నతస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో సక్రమంగా మధ్యాహ్న భోజనం అమలయ్యేనా..?

(మొదటి పేజీ తరువాయి)




ఇటీవల ప్రారంభమైన భోజన పథకంలో విద్యార్థులకు వడ్డిస్తున్న నాయకులు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వండిన వంటలను తెచ్చి కళాశాలలో చదువుకుంటున్న ఫస్ట్ ఇయర్ 94 మంది,సెకెండ్ ఇయర్ 153 మంది విద్యార్థులకు నాయకులు,అధికారులు,కళాశాల ప్రిన్సిపాల్ వడ్డించారు.రెండో రోజు కూడా ఉన్నత పాఠశాలలో వంటలను వండడంతో అక్కడ నుండి తెచ్చి విద్యార్థులకు వడ్డించారు.దింతో ప్రభుత్వ జూనియర్ కళాసాలలో సక్రమంగా మధ్యాహ్న భోజనం పథకం అమూలు అయేనా..?అనేది సందేహం వ్యక్తం అవుతుంది.రోజు వారిగా మెనూ ఏ వంటలు వండుతారో కూడా తెలియదు..ఉన్న త పాఠశాలలో వంటలు ఏలా వండుతారో..రుచి శుచి ఉందా..శుభ్రతగా వండుతారో..లేదో..నాణ్యమైన భోజనం వండి పెడుతారో లేదా అనే అంశాలపై తెలుసుకోవడానికి కళాశాల ప్రిన్సిపాల్ పర్యవేక్షించాల్సిన బాధ్యత ఎంతైన ఉంది.వంటలను వండేది ఉన్న త పాఠశాలలో అయితే విద్యార్థులకు వడ్డించేది కళాశాలలో కావడంతో పక్కింటి భోజనం కన్నా..స్వంత ఇంటి భోజనం మిన్నా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.విద్యార్థులకు అనుగుణంగా కళాశాలలోనే వంటలను వండితే ఏలా వండుతారో అనేది తెలిసివస్తుంది.ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకంపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.భోజన పథకానికి ప్రభుత్వం భారీగా ఖర్చులు పెడుతుందని పథకం నిరుగారే విధంగా చేస్తే సహించేది లేదని విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు. హంగు,ఆర్భాటాలతో సభలు సమావేశాలు నిర్వహించి గొప్పగా చెప్పుకోవడం కాదని ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమూలు అయేలా చూడడంపై బాధ్యత వహించాలని చెప్పారు.ఈ విషయంపై మేజర్‌న్యూస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణను విచారించగా అధికారుల చెప్పిన ప్రకారంగా ఉన్నత పాఠశాలో భోజనం వండి తెస్తారని ఇక్కడ మేము వడ్డిస్తామన్నారు.ఇంత మందికి వండాలని విద్యార్థుల సంఖ్యను ఫోన్‌లో చెప్పామన్నారు.

## ఈనెల 11 నుంచి శ్రీశైలంలో మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

సంకల్ప పఠనం తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడుతుంది.గణపతి పూజ తరువాత వృద్ధి, అభ్యుదయాల కోసం స్వస్తి పుణ్యాహ వాచనం జరిపించబడుతుంది.ఈ కార్యక్రమాల తరువాత బ్రహ్మోత్సవ నిర్వహణకు ఆధ్వర్యం వహించే శివపరివార దేవుడైన చండీశ్వరునికి విశేషపూజలు జరిపించబడతాయి.సాయంకాలం 5.30 గంటల నుండి అంకురారోపణ,అగ్నిప్రతి ష్ఠాపనల కార్యక్రమాలు జరిపించబడుతాయి.సాయంత్రం 7.00గంటల నుండి ధ్వజారోహణ, ధ్వజపటావిష్కరణ ఆయా కార్యక్రమాలు నిర్వహించబడతాయి.ముక్కోటి దేవతలను,సకల సృష్టిని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకుగాను ఈ ధ్వజారోహణ కార్యక్రమం జరిపించబడుతుంది.బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు నుండి 12వ తేది నుండి శ్రీస్వామిఅమ్మవార్లకు వాహన సేవలు నిర్వహించబడుతాయి.14వ తేదీ మకర సంక్రాంతి రోజున బ్రహ్మోత్సవ కల్యాణం జరిపించబడుతుంది.16వ తేదీ ఉదయం యాగపూర్ణాహుతి,కలశోద్వాసన, త్రిశూల స్నానం నిర్వహించబడుతాయి. సాయంత్రం సదస్యం,నాగవల్లి, ధ్వజావరోహణ నిర్వహించబడుతాయి. బ్రహ్మోత్సవాలలో చివరిరోజు 17న రాత్రి జరిగే పుష్పోత్సవం, శయనోత్సవం,ఏకాంతసేవలతో ఈ ఉత్సవాలు ముగియనున్నాయి.

**వాహన సేవ - విశేష కార్యక్రమము :**

11న సం క్రాంతి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, ధ్వజారోహణ, 12న భృంగి వాహన సేవ, 13న కైలాస వాహన సేవ,14న నంది వాహనసేవ, బ్రహ్మోత్సవ కళ్యాణం,15న రావణ వాహన సేవ,16న పూర్ణాహుతి, త్రిశూలస్నానం, సదస్యం,నాగవల్లి, ధ్వజావరోహణ,17న అశ్వవాహన సేవ (ఆలయ ఉత్సవం)పుష్పోత్సవం, శయనోత్సవం.

**కొన్ని ఆర్జిత సేవలు నిలుపుదల :**

ఉత్సవాల సందర్భంగా ఈ నెల 11వ తేదీ నుండి 17 వ తేదీ వరకు ఆర్జిత,ప్రత్యక్ష, పరోక్ష సేవలైన రుద్రహోమం, చండీహోమం, మృత్యుం జయహోమం, గణపతి హోమం, పరోక్ష సేవ) శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కల్యా ణం, శ్రీ స్వామి అమ్మవార్ల కల్యాణం,ఉదయాస్తమాసన సేవ, ప్రాతఃకాలసేవ, ప్రదోష కాలసేవ, ఏకాంత సేవలను నిలపుదల చేసినట్లు ఈవో పేర్కొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని డిఎం వినతి



తాడిపత్రి డి.ఎం శంకరయ్యకు వినతీపత్రం అందించిన యాతం కళ్యాన్ రెడ్డి

**కొలిమిగుండ్ల,మేజర్‌న్యూస్ః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని బందార్లపల్లె గ్రామంలో టీడీపీ నాయకుడు యాతం కళ్యాన్ రెడ్డి సోమవారం ఆర్టీసీ డిపో మేనేజర్ శంకరయ్య, సి.ఐ నందినికి వినతిపత్రం అందించి మా గ్రామంలో హైస్కూల్ చదివే విద్యార్థులు దాదాపు 80మంది ఉన్నారు. వీరంతా మా గ్రామానికి 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న జెడ్.పి హైస్కూల్ అంకిరెడ్డిపల్లె పాఠశాలకు కాలినడక లేదా ట్రాక్టర్‌లలో వెలుతున్నారు. మా గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి మా యందు దయ ఉంచి బస్సు కనీసం రెండుసార్లు అనగా ఉదయం 8ః30 గంటలకు బందార్లపల్లెలో బయలుదేరడం సాయంత్రం 4ః15 గంటలకు జెడ్‌పి హైస్కూల్ అంకిరెడ్డి నుంచి బయలుదేరి బందార్లపల్లెకు రావడం వంటి కనీస సౌకర్యం కల్పించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో యాతం కళ్యాన్ రెడ్డి, యాతం చంద్రహాస్ రెడ్డి, రాఘవ, వీరాంజి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డును మరమ్మతు చేయాలని ఒక్క రోజు పాదయాత్ర




పాదయాత్ర చేస్తున్న వివిధ పార్టీల నాయకులు

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:**హొళగుంద డణాపురం ఆర్‌అండ్‌బి రోడ్డును మరమ్మత్తు చేయాలని డిమాండ్ చేస్తు సోమవారం కాంగ్రేస్,సిపిఎం,సిపిఐ,కుల సంఘాలు,ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాల నాయకులు,కార్యకర్తలు హెబ్బటం నుండి ఆదోని సబ్ కలెక్టర్ కార్యలయం వరకు ఒక్క రోజు పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు.పాదయాత్రను కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పరిగెల మురళీకృష్ణ జెండా ఊపీ ప్రాంభించారు.అధ్వానంగా ఉన్న రోడ్డు గురించి ఎవ్వరు పట్టించుకోవడంలేదని దింతో ప్రయాణం నరక యాతనంగా మారిందని కాంగ్రేస్ పార్టీ తాలూక ఇన్‌చార్జీ లక్ష్మీనారాయణ విమర్శించారు.రోడ్డు సమస్యపై ఆదోని సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.వెంటనే రోడ్డు ను మరమ్మత్తును చేయాలని డిమాండ్ చేశారు.రోడ్డు దుస్థిని చూసి అధికారులు మండలానికి విధులు నిర్వహించడానికి రాలేకపోతున్నారని చెప్పారు. రోడ్డు మరమ్మత్తుకు వెంటనే నిధులు సమకూర్చి రోడ్డును పూర్తిగా మరమ్మత్తు చేయాలన్నారు.లేని ఎడల ఆందోళన కార్యక్రమాన్ని మరింత ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతు రోడ్డు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరమ్మత్తుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంరగేస్ పార్టీ ఆలూరు మండల కన్వీనర్ పూల రామాంజినేయులు,సిపిఎం రాధకృష్ణ,వెంకటేశ్,ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేశ్,రామాంజినేయులు,సిపిఐ హనుమంతు పాల్గొన్నారు.

# ఓటర్ల తుది జాబితా ప్రచురణ


ఓటర్ల జాబితాలను అందజేస్తున్న డీఆర్వో రామునాయక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం చేపట్టి తుది ఓటర్ల జాబితా విడుదల చేశామని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ తెలిపారు. సోమవారం డీఆర్వో చాంబర్‌లో తుది ఓటర్ల జాబితా పత్రాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈసందర్భంగా డీఆర్వో రామునాయక్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం అనంతరం జిల్లాలో 13,92,036 మంది ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలోని 1629పోలింగ్ స్టేషన్ పరిధిలో పురుష ఓటర్లు 6,81,581మంది, మహిళా ఓటర్లు 7,10,193మంది, ఇతరులు 262మంది ఉన్నారన్నారు. అన్ని నియోజకవర్గాల పోలింగ్ స్టేసన్ల పరిధిలో ఈఆర్వోలు తుది ఓటర్ల జాబితాను విడుదల చేసి ప్రదర్శిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ పార్టీ తరపున నాగశివసాయి సందీప్, సీపీఎం తరపున నరసింహులు, కాంగ్రెస్ పార్టీ తరపున రియాజ్ బాషా, టీడీపీ తరపున శివరామిరెడ్డి ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూములపై నిషేధం ఎత్తివేత హర్షణీయం


మాట్లాడుతున్న సత్రం రామక్రిష్ణుడు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** రాష్ట్రంలో పేద ప్రజలు తరతరాలుగా సాగు చేసుకంటున్న భూములను వారి సొంతం చేస్తూ సీఎం చంద్రబాబునా యుడు తీసుకున్న నిర్ణయం హర్షణీయ మని కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధ్యక్షుడు సత్రం రామక్రిష్ణుడు అన్నారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 22ఏ జాబితాలో ఉన్న భూముల పై త్వరలోనే నిషేధం ఎత్తివేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అధికా రికంగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. దీని వల్ల ఎంతోమంది పేదలకు మేలు జరుగుతుందన్నారు. జిల్లా ప్రజల తరపున సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## 2025కోర్టు డైరీ ఆవిష్కరణ



**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్ :** నగరంలోని న్యాయ సేవ సంస్థ కార్యాలయంలో సోమవారం కోర్టు డైరీ ఆవిష్కరించారు. కర్నూలు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ లీలావెంకటశేషాద్రి ఈ డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షుడు చలసాని అజయ్‌కుమార్, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ రవిగువేరా, రంగనాథ్, బి.ఎస్.రవికాంత్‌ప్రసాద్, దస్తగిరి, సీనియర్ న్యాయవాదులు మాదన్న, రమణయ్య, ఎన్.రామానుజులు, పవన్‌కుమార్, నరసింహులు రాజేష్, మధుబాబు, షఫి, శ్యామల, మహేష్, జగదీష్, శివ, రామ్‌నాయక్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## గాజులపల్లెలో ఘర్షణ.. ఇద్దరికి గాయాలు

**మహానంది, మేజర్‌న్యూస్ :**మండలంలోని గాజులపల్లె గ్రామంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరగగా ఇద్దరికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. సోమవారం సాయంత్ర స్థలం వివాదంలో ఘర్షణ జరగగా చింతల వెంకటసుబ్బయ్య, మనోజ్‌లు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నంద్యాల ఆసుపత్రికి తరలిచి మహానంది ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి తమ సిబ్బందితో గ్రామానికి చేరుకొని విచారణ చేస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## కేసీ కాల్వలను పరిశీలించిన ప్రాజెక్టు చైర్మెన్


కాల్వను పరిశీలిస్తున్న ప్రాజెక్టు చైర్మన్ రామలింగారెడ్డి

**బండిఆత్మకూరు , మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో కేసీ కెనాల్ నుంచి వస్తున్న నీటిని కడప - కర్నూలు (కేసీకెనాల్) ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పరిశీలించారు. సోమవారం కేజీ కెనాల్ అధికారులతో కలిసి ఆయన యర్రగుంట్ల, కరిమద్దె గ్రామాల మధ్య ఉన్న వద్దెల వాగుతో పాటు కేసీ కెనాల్ కాల్వ నుంచి వస్తున్న నీటిని, తూములను పరిశీలించి కేసీ కెనాల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట గ్రామ టీడీపీ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, గోవిందరెడ్డి, దూదేకుల సిద్ధయ్య, ఏఈలు మహేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, ఉన్నారు.

## పాఠశాల స్థల ఆక్రమణపై ఫిర్యాదు


వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థుడు

**ఉయ్యాలవాడ, మేజర్ న్యూస్ :** ఆర్ జంబుల దిన్నె గ్రామంలో ప్రాథ మిక పాఠశాల స్థలాన్ని గ్రామస్థుడు వెంకటే శ్వర్లు ఆక్రమించుకు న్నట్లు గ్రామ రైతు సుబ్బారెడ్డి సోమవారం ప్రజా పరిష్కార వేధి కలో ఫిర్యాదు చేశారు. వెంకటేశ్వర్లు పాఠశాల స్థలం, వంటగదిని కూడా ఆక్రమించుకొని పశువుల పాకగా ఉపయోగిస్తున్నాడని అన్నారు. ఈ విషయంపై అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.




## కోలుకోలేక మహిళ మృతి..

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో ఈనెల మూడవ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన గొల్ల జ్యోతిలక్ష్మి కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతి చెందినట్లు సమాచారం. భర్త గొల్ల శంకర్ ప్రసాద్ తాగుడుకు బానిసై ఇంట్లో కుటుంబం భారం కావడంతో భర్త మాట వినకపోవడంతో మనస్థాపం చెంది మూడవ తేదీన పురుగుల మందు తాగినట్లు తల్లి భాగ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## వెల్దుర్తిలో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య..


ఉరి వేసుకున్న వ్యక్తి పేరు బుడగ జంగాల రవి

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 14వ వార్డులోనీ నారాయణరెడ్డి నగర్ లో నివాసం ఉంటున్న బుడగ జంగాల రవి 35 తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం వెలుగు చూసింది. ఉదయం చుట్టుపక్కల వారు బుడగ జంగాల రవి ఇంటికి వెళ్లి తలుపులు కొట్టగా అతను ఎంతసేపటికి పలుకాకపోవడంతో కిటికీలో చూడగా ఉరివేసుకున్నట్లు గుర్తించారు. డోన్ లో ఉన్న తల్లి దగ్గర కు మృతుని భార్య పిల్లలు వెళ్లడంతో బుడగ జంగాల రవి ఒంటరిగా ఉంటూ మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని చుట్టుపక్కల వారు అనుమాన వ్యక్తం చేశారు. అతను ఉరి వేసుకుని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపారు.

## అనారోగ్యంతో పొదుపు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మృతి



**మిడుతూర్ మేజర్ న్యూస్ :** పొదుపు గ్రూపుల మండల మహిళా సమాఖ్య అధ్యక్షు రాలు గంటేపోగు శ్యామలమ్మ అనారోగ్యానికిగురై మృతి చెందినది సంఘటన స్థానిక వైకేపీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సోమవారం గంటే పోగు శ్యామలమ్మ భౌతిక కాయానికి ఏపీఎం సుబ్బయ్య ఏరియా కోఆర్డినేటర్ అంబమ్మ వెలుగు సీసీలు గాంధీ, కృష్ణారెడ్డి ,స్వామన్న ,నాగన్న, వివో ఏలునివాళులర్పించారు ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు ఏపీఎం సుబ్బయ్య మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన గంటె పోగు శ్యామలమ్మ మూడేళ్లుగా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మృతిచెందిన సంఘటన చాలా విచారకరమని మృతదేహాన్ని సందర్శించి పలువురునివాళులర్పించారు.

## అక్రమ కర్ణాటక మద్యం పట్టివేత


అక్రమ కర్ణాటక మద్యంతో ఎక్సైంజ్ పోలీసులు

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్నవారిని పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైంజ్ సిఐ భార్గవరెడ్డి, యస్ఐ చంద్రమోహన్ తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సాతనూరు గ్రామంలో తలారి రామచంద్ర అక్రమ కర్ణాటక మద్యంను నివాసందగ్గర అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేయడం జరిగిందని ఎక్సైంజ్ సిఐ భార్గవరెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో 384డులక్స్ విస్కి మద్యంబాటిళ్ళను పట్టుకొని స్వాదీనం చేసుకొని కేసు నమోదుచేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అలాగే కడదొడ్డి గ్రామంలో ఆంజనేయస్వామి గుడి దగ్గర కరిణి గ్రామానికి చెందిన ఆకుల నర్సన్న ఎ.పి.21.యస్.7343 అనే నెంబర్ స్కూటర్‌పై 15బాక్సులు తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు చేసి పట్టుకున్నట్లు యస్ఐ చంద్రమోహన్ తెలిపారు. దానితోపాటు కరిణి గ్రామానికి చెందిన బోయ మహదేవ, కడదొడ్డి గ్రామానికి చెందిన నాగేంద్ర అనే ఇద్దరు కూడా మద్యం తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో కోసిగిలోని వాల్మీకి సర్కిల్ దగ్గర 258టెట్రా ప్యాకెట్లును పట్టుకొని కేసునమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కడదొడ్డి నాగేంద్ర అనే ముద్దాయి పరారిలో ఉన్నట్లు తెలిపారు. సిఐ మంజునాథ్ ఆదేశాల మేరకు కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమలో ఎక్సైంజ్ యస్ఐ కార్తీక్‌సాగర్, ఏయస్ఐలు నాగరాజు, తిరుమల నాయుడు, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటు



వివిధ అభివృద్ధి అంశాలపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**కొత్త సంవత్సరంలో నంద్యాల పట్టణంలోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయపు భవనంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి ల్యాబ్, మెడికల్ పరికరాల కొరకు కలెక్టరేట్ నుండి రూ.15లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల నిధులతో బ్లడ్ రిఫ్రిజిరేటర్స్ సెంట్రిఫ్యూజ్, జీరో టీడీఎస్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు థైరాయిడ్ టెస్ట్ నిర్వహించేందుకు పరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించి సచివాలయ సిబ్బందికి ఓరియేంటేషన్ కార్యక్రమం నిర్వహించి పుట్టిన బిడ్డకు జనన ధృవీకరణ పత్రాలు మరణించిన వ్యక్తులకు మరణ ధృవీకరణ పత్రాలు నిర్ణీత గడువులోగా సంబంధిత వ్యక్తులకు పత్రాలు పంపిణీ చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఈకేవైసీ పూర్తి చేసి కంప్యూటరీకరించేలా సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని ఎంపీడీఓలు ఆదేశించారు ఆత్మకూరు పట్టణంలో నేటి నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమానికి ప్రతిరోజు మూడు లక్షల మందివస్తున్న నేపథ్యంలో చేస్తున్న ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షించాలన్నారు. నూతన సంవత్సరంలో వచ్చిన పుస్తకాలు, ఇతర మెటీరియల్‌ను ప్రతి జిల్లా అధికారి సంక్షేమ వసతి గృహానికి వెళ్లి అందజేయాలన్నారు. వచ్చేవారం నుంచి పదవ తరగతి పరీక్షల సంసిద్ధతపై హెచ్‌ఎంలు, ఎంఈఓలతో తాను సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. 19వ స్థానంలో ఉన్నామని గుర్తు చేస్తూ సాధన, సంకల్ప బలం ఉంటే వంద శాతం ఉత్తీర్ణత సాధించడం కష్టమేమి కాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# కురుబ కార్పొరేషన్ కొత్త డైరెక్టర్‌గా ఉదయ్ కుమార్ బాధ్యతలు



**ఆస్పరి, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరంలోని గొల్లపూడి ప్రాంతంలో ఉన్న బీసీ భవన్ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కురువ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఉదయ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేసి బుధవారం బాధ్యతలను అధికారికంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కురుబ కార్పొరేషన్ ద్వారా కురుబ కుల ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కురుబ కుల యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో కార్పొరేషన్ ముఖ్యభూమిక పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఆస్పరి మండల అధ్యక్షుడు అరవింద్ కుమార్, నాయకులు అంజి కుమార్, బీసీ నాయకులు, కార్పొరేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపాడులో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే

- మంత్రాలయం తెలుగుతమ్ముళ్ళతో సుదీర్ఘ చర్చలు
- భారీగా తరలివచ్చిన స్వర్గీయ బి.వి.మోహన్‌రెడ్డి అభిమానులు


పల్లెపాడులో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న తెలుగుతమ్ముళ్ళు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పల్లెపాడు గ్రామంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి రావడం జరిగింది. గతంలో తెలుగుదేశంపార్టీ కంచుకోటగా కోసిగి మండలంలో పల్లెపాడు ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే స్వర్గీయ బి.వి.మోహన్‌రెడ్డి ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా పోటీచేసే సమయంలో కోసిగి మండలం ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కలిసి ఉంది. దీనితో స్వర్గీయ బి.వి.మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించిన కీలకపాత్రలో కోసిగి మండలంలోని పల్లెపాడు గ్రామంలో స్వర్గీయ లక్ష్మిరెడ్డి, రామిరెడ్డి, ముత్తురెడ్డి చక్రం తిప్పడం జరిగింది. దీనితో స్వర్గీయ మోహన్‌రెడ్డి పల్లెపాడు సోదరులకు ప్రత్యేకస్థానం కల్పించి ఉన్నతమైన స్థానంలో నిలబెట్టడం జరిగింది. దీనితో పల్లెపాడు సోదరులు బి.వి.మోహన్‌రెడ్డికి నమ్మినబంట్లుగా ఆయన చనిపోయిన తరువాత కూడా ప్రస్తుతం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరెడ్డితో పల్లెపాడు సోదరులు సంబంధాలు కొనసాగిస్తూనే ఉన్నారు. అలాగే మంత్రాలయం మండలంలో మాధవరం రామిరెడ్డికి కూడా స్వర్గీయ బి.వి.మోహన్‌రెడ్డి శిష్యులు కావడంతో ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి మాధవరం రామిరెడ్డి తనయుడైన రాఘవేంద్రరెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇప్పించడంలో ఎమ్మెల్యే జయనాగేశ్వరెడ్డి పాత్ర కూడా ఉన్నట్లు అప్పట్లో గుసగుసలు వినిపించాయి. అయితే మంత్రాలయం ఎమ్మెల్యేగా రాఘవేంద్రరెడ్డి ఓడిపోయారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా జయనాగేశ్వరరెడ్డి గెలిచారు. దీనితో జయనాగేశ్వరెడ్డికి, టిడిపి ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డితోపాటు పల్లెపాడు సోదరులు నమ్మిన బంట్లుగా కొనసాగుతున్నారు. అయితే సోమవారం సీనియర్ తెలుగుదేశం నాయకుడు పల్లెపాడు రామిరెడ్డి నివాసానికి ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి మండలంలో పెద్ద చర్చాంశనీయంగా మారింది. జిల్లాలో జయనాగేశ్వరరెడ్డి ఓ ముఖ్యమైన ఎమ్మెల్యేగా చంద్రబాబుకు, నారాలోకేష్‌క నమ్మినబంటుగా ఉండడంతో పల్లెపాడు గ్రామంలో టిడిపి ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, పల్లెపాడు సోదరులు సీనియర్ తెలుగుదేశం నాయకులు దాదాపుగా 4గంటలకుపైగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ చర్చల్లో రాజకీయ సంబంధించిన దానిపైన చర్చలు జరిపినట్లు విశ్వనీయ సమాచారం.

బి.వి.పై తగ్గని అభిమానం: స్వర్గీయ మాజీ మంత్రి బి.వి.మోహన్‌రెడ్డి అంటేనే కోసిగి–కోసిగి అంటేని బి.వి.మోహన్‌రెడ్డి అనే మాదిరి ఆయన పరిపాలనలో కొనసాగించడం జరిగింది. ఆయన చేసిన అభివృద్ధి, ప్రేమానురాగాలు, పలకరింపులు వంటివాటిని మర్చిపోకుండా తనయుడైన జయనాగేశ్వరరెడ్డిని చూడడానికి బి.వి.మోహన్‌రెడ్డి అభిమానులు పల్లెపాడులో పెద్దెత్తున వెళ్ళడం జరిగింది. ఇప్పటికి బి.వి.మోహన్‌రెడ్డి అంటేనే తెలుగుతమ్ముళ్ళు అభిమానమింతని చెప్పలేము.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుంది

– శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కార్యకర్తలకు అండగా ఉంటూ పెద్దన్నగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని తత్తూరు గ్రామంలో శ్రీ లక్ష్మి రంగనాథ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆయనకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం గ్రామంలోని చిన్నముంతల శిరోమణికి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.81 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నిత్యం కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడుతుందని, ఆపదలో ఉన్న వారికి సహాయం అందించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ నాయకులు గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, ఎంపీడీవో గోపీకృష్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గురురాజాలో అట్టహాసంగా ఇంట్రా స్కూల్ క్రికెట్ టోర్నమెంట్




క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ వసుధారాణి, ఉపాధ్యక్షురాలు మాధవిలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలోని శ్రీగురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఇంట్రా స్కూల్ బాలికల సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. బాలికల క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా గురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరిరెడ్డి, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షులు డాక్టర్ వసుధా రాణి, ఉపాధ్యక్షురాలు మాధవి, గురురాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలిరెడ్డి, డాక్టర్ లక్ష్మి సౌజన్య, డాక్టర్ లక్ష్మి ప్రసన్నలు అతిథులుగా విచ్చేశారు. ముందుగా క్రికెట్ టోర్నమెంట్ క్రీడా పతాకాలను ఆవిష్కరించారు. క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అంతర్ పాఠశాలలో భాగంగా బాలికలకు ప్రత్యేకంగా ఈ సర్కిల్ క్రికెట్‌ను క్రీడను 14బృందాలుగా ఏర్పాటు చేసి ఘనంగా ఈ క్రీడలు నిర్వహించినట్లుగా చైర్మన్ దస్తగిరి తెలీఇపారు. బాలికలకు అన్ని రంగాలలో మమేకం చేస్తూ విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని ఉద్దేశంతో ఈక్రీడలు నిర్వహిస్తున్నామని వివరించారు. డాక్టర్ వసుధారాణి, మాధవిలు మాట్లాడుతూ బాలికలకు ప్రత్యేకంగా క్రీడలు నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. శారీరక దృఢత్వం కలిగి, ఒత్తిడి తగ్గి, మేధస్సు వికసించడానికి ఇటువంటి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. అమ్మాయిలు ప్రతి రంగంలో రాణిస్తున్నారనడానికి ఇటువంటి క్రీడలే నిదర్శనం అన్నారు అనంతరం విజేతలకు మెమోంటోతో పాటు గోల్డ్, సిల్వర్ మెడల్‌ను అందజేసి విజేతలకు అభినందన తెలిపారు. అనంతరం విద్యాసంస్థల డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి అతిథులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు, భరత్, ఓబులేసు, రాజేష్‌లు పాల్గొన్నారు.

# ఆర్.అండ్.బి గెస్ట్‌హౌస్‌ను సందర్శించిన మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన ఆర్.అండ్.బి శాఖ గెస్ట్‌హౌస్ నిర్మాణ పనులను సోమవారంనాడు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆర్.అండ్.బి గెస్ట్‌హౌస్ ప్లాన్‌ను అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి ప్లాన్‌కు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే శిథిలావస్థలో ఉన్న ఆర్.అండ్.బి శాఖ భవనాన్ని కూడా మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి శాఖ ఈ.ఎన్.సి నయిముల్లా, ఆర్.అండ్.బి ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.


ప్లాన్‌ను పరిశీలిస్తున్న మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి

సూర్య

మంగళవారం | 07 జనవరి 2025

# సీనియర్ పాత్రికేయుడు ఈనాడు రవి ఆకస్మిక మృతి



ఎస్ఆర్పి ఆనంద్ అలియాస్ ఈనాడు రవి (ఫైల్‌ఫోటో)

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాలకు చెందిన సీనియర్ పాత్రికేయుడు ఎస్ఆర్పి ఆనంద్ అలియాస్ రవి సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈనాడు పత్రికలో ఎన్నో ఏళ్లు పాత్రికేయుడుగా రవి సేవలు అందించారు. ప్రారంభంలో పాణ్యం పాత్రికేయుడుగా పని చేస్తూ ఆ తరువాత నంద్యాల ఈనాడులో పని చేశారు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే పలువురు ప్రముఖులు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



రవి పార్థివదేహానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి ఫరూక్

**పార్థివదేహానికి నివాళులు అర్పించిన మంత్రి ఫరూక్ :** రవి పార్థివదేహానికి రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సోమవారం రవి పార్థివదేహానికి సాయంత్రం నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుబాన్ని పరామర్శించారు. మంత్రి మాట్లాడుతూ రవి ఆకస్మిక మరణం తీరని లోటన్నారు. ఆయన వెంట కృపాకర్, జార్జ్, భాస్కర్ తదితరులు ఉన్నారు. అలాగే నేషనల్ విద్యాసంస్థల అధినేత డా. ఇంతియాజ్ అహమ్మద్ ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.

**నంద్యాల మంచి రిపోర్టర్‌ను కోల్పోయింది– బొజ్జా దశరథరామిరెడ్డి :** నంద్యాల ఒక మంచి రిపోర్టర్‌ను కోల్పోయిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు. ఈనాడు మాజీ విలేకరి రవికి సామాజిక అంశాల పట్ల బాధ్యత ఉండిందన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తన కలంతో అధికార యంత్రాంగం దృష్టికి తెచ్చేవారన్నారు. రవి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**నివాళులు అర్పించిన ఎపియూడబ్ల్యుజే :** ఈనాడు మాజీ పాత్రికేయుడు, ఎపియూడబ్ల్యుజే సభ్యుడు రవి పార్థివదేహానికి నంద్యాల ఎపియూడబ్ల్యుజే నివాళులు అర్పించింది. నంద్యాలకు చెందిన ఎపియూడబ్ల్యుజే సభ్యులు, పలువురు సీనియర్, జూనియర్ పాత్రికేయులు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఎపియూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు మధుబాబు రవి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఎపియూడబ్ల్యుజే జిల్లా ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ బాష, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చలంబాబు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కండే శ్యామ్ సుందర్‌లాల్ రవి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్సీ ఇసాక్**



రవి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మంత్రి

**బాష :** సీనియర్ పాత్రికేయులు ఈనాడు రవి అలియాస్ ఎస్.ఆర్.పి ఆనంద్ అకాల మృతి పట్ల ఎమ్మెల్సీ ఇసాక్ బాష తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పాటుపడతాం

**– వైఎస్సార్ ఎంపిటీసీ టీడీపీలో చేరిక – మాజీ టీడీపీ ఇంఛార్జీ**

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పాటు పడతామని మాజీ టీడీపీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. సోమవారం ఆరేకల్ గ్రామ ఎంపిటీసీ బోయ తిమ్మారెడ్డి, వైఎస్సార్ నాయకులు టీడీపీ మాజీ ఇంచార్జీ కృష్ణమ్మ ఆధ్వర్యంలో టీడీపీ కండువాతో తెలుగుదేశం పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాబోయే ఐదేళ్లలో ఆరేకల్ గ్రామం అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, వడ్డేమాను గోపాల్, సాధిక్ వలి, కపటి, కుప్పగల్లు మాజీ సర్పంచులు మాధవ, రాముడు, గణేకల్ ఎల్లప్ప, బంగారు బాబు, మల్లయ్య, తిమ్మప్ప, లక్ష్మయ్య, కిష్టప్ప, పెద్దతుంబళం శ్రీనివాస్, నరసప్ప, అలసందగుత్తి వెంకటేష్, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వైఎస్సార్ నాయకులు

# పీఆర్‌టీయు ఉపాధ్యాయ యూనియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే




ఉపాధ్యాయ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** పీఆర్‌టీయు ఉపాధ్యాయ యూనియన్‌కు సంబంధించిన ఉపాధ్యాయ యూనియన్ క్యాలెండర్‌ను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య సోమవారం తత్తూరు గ్రామంలో లక్ష్మి రంగస్వామి సన్నిధిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకై ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పీఆర్‌టీయు యూనియన్ పోరాడుతూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో ముందుంటుందని ఆయన అన్నారు. ఇలానే నిత్యం ఉపాధ్యాయుల సమస్యలపై మరింత పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు స్టేట్ కౌన్సిలర్, ప్రధానోపాధ్యాయుడు జాకీర్ హుసేన్, పీఆర్‌టీయు డిస్ట్రిక్ కౌన్సిలర్లు ప్రధానోపాధ్యాయులు హనుమంతరెడ్డి, ఎంపీడీవో గోపీకృష్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, టీడీపీ నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో మాస్టర్ చెఫ్ విజయవంతం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని మాధవనగర్ నారాయణ పాఠశాలలో స్కూల్ ఏజీఎం రమేష్‌కుమార్ ఆదేశాల మేరకు సోమవారం పౌష్టికాహారంపైఊ విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన ప్రదర్శన నిర్వహించారు. మాస్టర్ చెఫ్ ప్రదర్శనకు న్యాయ నిర్ణేతలుగా వెంకటేశ్వర్లు, రాధ, రంజిత్ హాజరై మాట్లాడారు. పిల్లలు తినే ఆహారం రుచికరంగా కాకుండా ఆరోగ్యకరంగా ఉండటానికి కొన్ని రకాల ఆహార పదార్తాలను ఎంపిక చేసుకోవాలన్నారు. ఆయిల్ లేకుండా తల్లిదండ్రుల సహాయంతో చిన్నారులు తయారు చేసిన పిండి పదార్థాలను ప్రదర్శనలో ప్రదర్శించారు. వీటిని అతిథులు సందర్శించి నిబంధనల ప్రకారం తయారు చేసిన పిండి పదార్థాలను పరిశీలించి ఉత్తమ వంటకాలను ఎంపిక చేసి విద్యార్థులకు మెమోంటో, సర్టిఫికెట్ అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి, ఉపాధ్యాయులు, తలల్లిదండ్రులు పాల్గొన్నారు.




ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు స్వాగతం పలికిన

# మండల అధికారులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తత్తూరు గ్రామంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు మండల అధికారులు ఘన స్వాగతం పలికారు. సోమవారం ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడానికి వచ్చిన సందర్భంగా ఎంపీడీవో గోపీకృష్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్‌లు ఎమ్మెల్యేకు బుకే అందజేసి స్వాగతం పలికారు.



# జిల్లా స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలు

**బండిఆత్మకూరు , మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పెద్దదేవళాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురష్కరించుకొని శ్రీ బాధుల్లాస్వామి, శ్రీ మునిమంద లింగమయ్య స్వామి వార్ల సరిగెత్ సందర్భంగా ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆరేలి పెద్దస్వామి, శ్రీకాంత్, రమణ, జయన్నలు తెలిపారు. పోటీలు ఈనెల 14వ తేదీన ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. బహుమతులు వరుసగా మొదటి బహుమతి రూ.20 వేలు, రెండవ బహుమతి రూ.10 వేలు, మూడవ బహుమతి రూ.5 వేలు, నాల్గవ బహుమతి రూ.3 వేలు నగదు ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనవలసిన వారు 60 కిలోలకు మించి ఉండరాదని వారు తెలియజేశారు. సంప్రదించాల్సిన నంబర్లు 6301880383, 9652520110 ఫోన్ చేసి తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు.

# ఎన్టీఆర్ లేఅవుట్ హద్దులపై సర్వే..



హద్దులపై సర్వే చేస్తున్న మండల సర్వేయర్ హేమంత్ కుమార్ రెడ్డి

**వెల్దుర్తి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలోని నక్కల తిప్ప పై ఉన్న ఎన్టీఆర్ లేఅవుట్ 2016 నుండి 2018 వరకు కూడా పరిధిలో పేదలకు కేటాయించిన ఎన్టీఆర్ లే అవుట్ హద్దుల పై మండల సర్వేయర్ హేమంత్ కుమార్ రెడ్డి సోమవారం సర్వే నిర్వహించారు. 11.50 ఎకరాల ఈ లేఅవుట్లో గతంలో 364 మంది లబ్ధిదారులకు రికార్డు ప్రకారంగా పట్టాలిచ్చారు. ఆనాటి నుండి నేటి వరకు నిర్మాణాలు సాగకపోవడంతో కొంత పొలం ఆక్రమణకు గురైందన్న విషయంపై ప్రజా ఫిర్యాదు వేదికలో ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ లేఅవుట్‌ను సందర్శించి సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి ఉన్నత అధికారులకు నివేదించనున్నట్లు సర్వేయర్ హేమంత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ లేఅవుట్ ప్రాంతంలో పట్టాలను రద్దుచేసి మహాత్మ జ్యోతి బాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలకు 10 ఎకరాలు సేకరించే పనిలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

## సమగ్ర సశ్వరక్షణతో మిరప, ఉల్లి పంటలలో అధిక దిగుబడులు సాధ్యం



శిక్షణా తరగతులో రైతులతో మాట్లాడుతున్న ఉద్యాన వన శాఖ అధికారి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** సమగ్ర సశ్వరక్షణ చర్యలు పాటించడం ద్వార ఉల్లి, మిరప పంట లలో అధిక దిగుబడులు సాదించ వచ్చునని ఎమ్మిగనూరు ఉద్యాన వనశాఖ అధికారి శ్రీవాణి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఉల్లి, మిరప పంటలను సాగు చేసిన రైతులకు ఒక్క రోజు శిక్షణా తరగలు నిర్వహించారు. ఈసందర్బంగా శ్రీవాణి రైతులను ఉద్దేశించి మాట్లాడ ఎలతూ ఉల్లి, మిరప పంటలు అధిక పెట్టు బడులతో కూడిన పంటలు కావున రైతులు సమగ్ర సశ్యరక్షణ చర్యలు తీసుకుంటేనే అధికి దిగుబడులు వచ్చి రైతులకు లాబాలు వస్తాయ ని లేక పోతే రైతులు ఇబ్బంది పడాల్సి ఉంటుందన్నారు. మిరప, ఉల్లి, పంటలలో వచ్చు తెగుళ్ళు, పురుగులు, మరియూ తెల్లదోమ, పచ్చ దోమ, మొదలైన వాటి నివారణ గురించి రైతులకు సమగ్రంగా వివరించారు. సలహాలు, సూచనలు అవసరమైన రైతులు స్థానిక వీఏఏ. వీహెచ్ఎలను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ మేజర్ సర్పంచ్ హైమావతి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మిరప కోతకై వలస వెళ్ళిన కూలీలు

**పెద్దకడుబూరు ఎస్సీకాలనీ నుండి 50మంది కూలీలు వలస**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్ వ్యవసాయ పనులు ముగియడంతో కూలీలకు చేతి నిండా దోరకక బ్రతుకు తెరువు కోసం తమ ఇళ్ళకు తాళాలు వేసి పిల్ల పాపలతో మూటాముల్లె సర్దుకోని గుంటూరు జిల్లా జూపూడి గ్రామానికి మిరప పంట కోత కోయడానికి వెళ్లి పోతున్నామని పెద్దకడుబూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ప్రభుదాస్. బుజ్జి. రాజు. రంగన్న మొత్తం వంద కుటుంబాలు సోమవారం రాత్రి రెండు లారీలలో వలస వెళ్లి తున్నామని వారు తెలిపారు. అలాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయున కూలీలకు సరిపడే పనులు లేక పోలేదని వారు అన్నారు. అలాగే ఈ గ్రామాలలో కూలీలకు సరైన కూలీలు ఇవ్వకపోవుడం వలన దూర ప్రాంతాలకు వెళ్లేతే.. కాస్త నాలుగు రూపాయలు వెనక వేసుకుంటా మన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పిస్తే ఇక్కడే పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారమన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఉన్న చోటనే పనులు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.

# బంగారు పతకాలకు ఆహ్వానం

**– క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**



మాట్లాడుతున్న రిజిస్ట్రార్

క్లస్టర్ విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవానికి బంగారు పతకాలు ఇచ్చే దాతలను ఆహ్వానిస్తున్నామని రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఆయన విశ్వవిద్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. 08.02.2025న యూని వర్సిటీ మొదటి స్నాతకోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 866మందికి డిగ్రీలు అందజేస్తు న్నట్లు తెలిపారు. దాతలు, పూర్వ విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు బంగారు పతకాలను బహుమతిగా విద్యార్థులకు ఇవ్వడానికి యూనివర్సిటీ ఆహ్వానిస్తుందనానరు. మరిన్ని వివరాల కోసం 7013159019 నెంబరును సంప్రదించాలన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన జడ్పీటిసి దంపతులు



**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామం లో తెలుగు లక్ష్మీనారాయణ అనే వ్యక్తి మరణించడంతో వారి కుటుంబానికి జడ్పీటిసి జ్యోతి రామలింగేశ్వర్ రెడ్డి దంపతులు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని టిడిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ వరప్రసాద్ లు ఇంటికి వెళ్లి లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు అందించారు.

## వైన్ షాపును తక్షణమే తొలగించాలి




**ఓర్వకల్లుమేజర్ న్యూస్ :** ఓర్వకల్లు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వైన్ షాప్‌ను తొలగించి ఊరు బయట ఏర్పాటు చేయాలని సిపిఐ సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వైన్ షాపు ముందు సిపిఎం సిపిఐ పార్టీల మండల నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాగన్న, సిపిఐ మండల కార్యదర్శి రమేష్, ఏపీ రైతు సంఘం సుధాకర్, కేవీపీఎస్ మండల కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైన్ షాపును ఊరి మధ్యలో ఏర్పాటు చేయడం వల్ల మహిళలు విద్యార్థులు ప్రజలు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా అధి కారులు స్పందించి ఇక్కడ ఉన్న వైన్ షాపును ఊరు బయట ఏర్పాటు చేయవలసిందిగా డిమాండ్ చేశారు లేని పక్షములో గ్రామ ప్రజలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వేగవంతం చేయండి



మాట్లాడుతున్న ఎఫ్ డి పి జిల్లా నోడల్ అధికారి : డాక్టర్ జగదీష్ చంద్ర రెడ్డి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ఈనెల 20వతేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నిర్వహించే రెండో విడత ఎన్సిడిసి సర్వే వివరాలను యాప్ లో నమోదు చేయాలని నంద్యాల జిల్లా ఎఫ్‌డిపి నోడల్ అధికారి జగదీష్ చంద్రరెడ్డి అన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రమైన చాగలమర్రిలోని పీహెచ్సీ సమావేశ మందిరంలో వైద్యాధికారిణి పి. అంజలి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏఎన్ఎం ఎమ్మెల్యే హెచ్ పి ఆశలకు ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులందరికీ ఆశ మగవాళ్ళు ఇంటర్లు టీమ్‌గా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించి పరీక్షలు నిర్వహించాలన్నారు లెప్రసీ కేసులను గుర్తించి అలాగే చర్మంపై స్పర్శ లేని మచ్చలు చేతుల నుండి వస్తువులు జారిపోవడం కాళ్ల నుండి చెప్పులు జారిపోవడం లాంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించాలన్నారు అనుమానిత లెప్రసీ కేసులను గుర్తించి వారిని పి. హెచ్. సికి తరలించి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎన్సీడీసీ సర్వే లో భాగంగా భాగంగా బీపీ షుగర్ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి సంబంధిత యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రామలింగారెడ్డి, ముత్యాలపాడు పీహెచ్సీ ఎంపీఈవో వెంకటే శ్వర్లు సుబ్బారాయుడు ఆశాలు ఎంహెచ్ ఎమ్మెల్యే ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణ..



మాట్లాడుతున్న టి. నాగేంద్ర

**డోన్, మేజర్‌న్యూస్:** విద్యుత్ చార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నేటి నుండి 2025-2026 సంవత్సరానికి సంబందించి డిస్కమ్ ప్రతిపాదించిన వార్షిక ఆదాయం, అవసరాలు విద్యుత్ చార్జీలపై మూడు రోజులపాటు 7, 8వ తేదిలలో విద్యుత్ చార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని విద్యుత్ డోన్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. నాగేంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నుండి ఏపిఈఆర్‌సి చెందిన ఉన్నతాధికారులు హైబ్రీడ్ విధానంలో(వీడియో కాన్ఫరెన్స్) ద్వారా ప్రజాభిప్రాయం సేకరిస్తామన్నారు. అదేవిధంగా 10వ తేది కర్నూలుకు చెందిన ఏపిఈఆర్‌సి ఉన్నతాధికారులు నిర్వహిస్తారన్నారు. విద్యుత్ వినియోగదారులు స్థానికంగా ఉంటే విద్యుత్ కార్యాలయానికి వచ్చి తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు.

## హైరిస్క్ ప్రెగేన్సీపై శిక్షణ కార్యక్రమం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని మెడికల్ కళాశాల లెక్చరర్ గ్యాలరీలో సోమవారం హైరిస్క్ ప్రెగెన్సీ ఇంటిగ్రేటెడ్ మేనేజ్‌మెంట్, ట్రాకింగ్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న మహిళా ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర స్థాయి శిక్షకులు డాక్టర్లు ప్రియాంక, శివప్రసాద్, అనుదీప్తి పీపీపీ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలఅధికారులునాగప్రసాద్,ఉమా,అన్నపూర్ణ, విజయరాజు, డెమోశ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ రూరల్ సిఐగా మురళీధర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా మురళీధర్ రెడ్డిని ఆళ్లగడ్డకు బదిలీ చేస్తూ డిఐజి కోయ ప్రవీణ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. నిన్నటి వరకు ఇక్కడ రూరల్ సిఐగా విధులు నిర్వహించిన కంబగిరి రాముడు బదిలీపై నంద్యాల 3 టౌన్ కు వెళ్లారు.

## పెద్దకడుబూరులో ముమ్మరంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలో స్థానిక ఎస్సీ కాలనీలో పోలీసు స్టేషన్‌కు వెళ్ళే ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ముందు ఉన్న మురుగు కాలువ నిర్మాణం ఎన్నోఏళ్ళునుచి నిర్మాణం పనులు చేపట్టక పోవడంతో ఈ దారి గుండా వెళ్లే పలువురు గ్రామస్తులు. పోలీసు సిబ్బంది. వైద్యులు వారి సిబ్బంది. ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు అనేక ఇబ్బందులుకు గురయ్యేవారు. అయితే ఎట్టకేలకు మండల



పరిషత్ అధ్యక్షురాలు బాపురం శ్రీవిద్య. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు చొరవతో కాలువ నిర్మాణం పనులకు గాను సుమారుగా రూ 6 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి సిమెంటు డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టారు. అలాగే కల్వర్టులు పనులు కూడా ముమ్మరంగా సాగుతున్నాయి. సిమెంటు డ్రైనేజీ కల్వర్టు వంటి పనులు చేపట్టడం వల్లస్థానిక కాలనీవాసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, వైద్యులు ప్రజాసంఘాల నాయకులు ఎంపిపి శ్రీ విద్యకు వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

## గ్రామానికి ఉపయోగపడే పొలాన్ని గ్రామ అభివృద్ధికి కేటాయించండి..

గని గ్రామ ప్రజలు..



కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న గని గ్రామ ప్రజలు

**గడివేముల మేజర్ న్యూస్ :** మండలంలోని గని గ్రామంలో 165/2 సర్వే నెంబర్‌గల భూమిని గని గ్రామ ప్రజలు పూర్వకాలం నుండి గని గ్రామంలోని పశువులకు త్రాగునీటికి మరియు పొలానికి సంబంధించిన మట్టిని ఇంటి పైకప్పుకు వాడుకుంటుటారు. 2013 వ సంవత్సరంలో గ్రామపంచాయతీకి మరియు గ్రామ పెద్దలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మరియు గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా గ్రామానికి అవసరాలకు ఉపయోగపడే ఐదు ఎకరాల పొలాన్ని పట్టా కింద మాజీ సైనికునికి ఇచ్చారు. గ్రామానికి ఉపయోగపడే పొలంలో 2008 సంవత్సరంలో మరియు 2018 వ సంవత్సరంలో పశువులకు త్రాగునీరు కొరకు ఉపాధి హామీ పథకం కింద నీటి కుంటలను తవ్వించారు. గని గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి కమిటీ తీర్మానంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జిందాల్ సి ఎస్ ఆర్ గ్రాండ్ నిధులనుండి 16% శ్రమదానంతో అమృత్ సరోవరో పేరిట 2023 సంవత్సరంలో నీటి కుంటను ఏర్పాటు చేసుకున్నాము. ఈ పొలంలో కుంట ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల పొలాల బోర్లకు భూగర్భ జలాలు పెరగటానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని గ్రామ ప్రజలు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ను కలిసి మాజీ సైనికునికి ఇచ్చిన భూమిని గ్రామ అవసరాలకు ఉపయోగపడేలా చేసి మాజీ సైనికునికి వేరేచోట భూమిని కేటాయించాలని స్పందన కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనీయను గని గ్రామ సర్పంచ్ కత్తి తులసమ్మ, మండల అధ్యక్షురాలు నాగమద్దమ్మ, మాజీ సర్పంచ్ ప్రసాద్, గూడూరు చెన్నకేశవరెడ్డి, మంచాలకట్ట మురళీమోహన్ రెడ్డి, హర్ష, రామకృష్ణ, మద్దిలేటి, అన్సర్ భాష, సాయి శేఖర్, నాయుడు, వెంకటేష్ గని గ్రామ ప్రజలు, రైతులు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ను కోరారు.

## మార్పు అంటే ఏదో అనుకున్నాం.. ప్రజల ఆస్తులను కొట్టేయడమేనా..?

- ఆదోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారింది
- నిన్న నకిలీ ఆధార్ కార్డుతో, ఇవాళ ఏకంగా బ్రతికున్న మనిషినే చనిపోయినట్లు సృష్టించి రిజిస్ట్రేషన్లు
- ఆదోనిలో రోజురోజుకి అవినీతి అక్రమాలు పెరిగిపోతున్నాయి
- మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఘాటు విమర్శలు
- ఎవరు తప్పు చేసినా ప్రజలు తిరగబడాలని వ్యాఖ్య
- బాధితుల పక్షాన వైసీపీ పార్టీ ఉంటుంది :ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌లు

**ఆదోనిటౌన్,మేజర్ న్యూస్:** మార్పు మార్పుఅంటే ఏదో అనుకున్నాం.. అమాయక ప్రజల ఆస్తులను అక్రమంగా కొట్టేయడమేనా? మార్పు అంటే.. ఇదా ఆదోని ప్రజలు కోరుకున్న మార్పు అంటూ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఫైర్ అయ్యారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌తో కలిసి సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడారు. ఆదోనిలో అమాయక వ్యక్తులకు చెందిన వ్యాల్యూ ఉన్న భూములపై అక్రమార్కుల కన్ను పడిందన్నారు. మొన్న ఆమధ్యన ఆధార్ కార్డును మార్చివేసి అక్రమంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పుడు అన్ని రాజకీయ పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో వెనక్కి తగ్గిన సంగతిని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు ఏకంగా బ్రతికున్న మనిషినే చనిపోయినట్లు డెత్ సర్టిఫికెట్లు, ఫ్యామిలీ సర్టిఫికెట్లు సృష్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మండిపడ్డారు. ఇలాంటి రిజిస్ట్రేషన్ ను వెంటనే రద్దు చేసి బాధితులకు న్యాయం చేయాలని సాయిప్రసాద్‌రెడ్డి డిమాండ్‌చేశారు. ఈ తతంగంపై ఆదోని కూటమి పార్టీలు, వామపక్ష పార్టీలు నోరు మెదపాలని కోరారు. ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా మారిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటినుంచి ఆదోనిలో అక్రమాలు, అవినీతి దందాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఘాటుగా విమర్శించారు. ఆదోనిలో ఏతప్పు జరిగినా తోలు తీస్తానని కూటమి ఎమ్మెల్యే అంటున్నారు. నకిలీ ఆధార్ కార్డుతో రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యవహారంలో ఎమ్మెల్యే వెనుకున్న వ్యక్తులే ఉన్నారన్న సంగతి అందరికీ తెలిసినదే. మరి ఎమ్మెల్యే ఎవరి తోలు తీశాడో తనకు అర్థంకావడం లేదని ఎద్దేవా చేశారు. సరిగ్గా అలాంటిదే ప్రస్తుతం జరిగిన ఈ అక్రమ రిజిస్ట్రేషన్ తతంగానికి కూడా ఎవరు కారుకులో ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఈ రిజిస్ట్రేషన్ ను వెంటనే రద్దు చేయాలని లేనిపక్షాన బాధితుల తరపున రిజిస్ట్రేషన్ ఆఫీసులో వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. గరుసుకో రేటు, గుడ్లకు ఓరేటు.. ప్రతి వ్యాపారానికి ఓరేటు.. ఇలా అవినీతి దందాలు ఆదోనిలో జరుగుతుండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఎంతోకష్టపడి సంపాదించుకున్న ఆస్తులను కాపాడుకోవడం ఆదోని ప్రజలకు పెద్ద సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో తమ ఆస్తులను చెక్ చేసుకోవాలని సూచించారు. నాడు నేడు కింద స్కూళ్లు, ఆసుపత్రులు,17మెడికల్ కాలేజీలులాంటి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాష్ట్రంలో మరెన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టినఘనత వైయస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని స్పష్టం చేశారు. ఎవరు తప్పు చేసినా తిరగబడే రోజులు రావాలని ఆదోని ప్రాంత ప్రజలకు మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ మూడు నెలల క్రితం ఒక నకిలీ ఆధార్ కార్డును సృష్టించి అక్రమ ఆస్తిని కొట్టేసిన ఘటన ఇంకా మరచిపోలేదన్నారు. ఇప్పుడు సర్వేనెంబర్ 321 ఏ' లో 6 ఎకరాల 50 సెంట్లకు సంబంధించిన వ్యవహారంలో ఏకంగా బ్రతికున్న వ్యక్తిని 2009లోనే చనిపోయినట్లు సృష్టించడమే కాకుండా, అది కూడా అతను చనిపోయిన రోజే ఫ్యామిలీ సర్టిఫికేట్, డెత్ సర్టిఫికేటు చేసుకున్నట్లు సృష్టించడంపై ఆయన ఒకింత ఆశ్చర్యాన్ని, ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ కారుకులైన సబ్ రిజిస్టార్ ను అలాగే దీనికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ డిమాండ్ చేశారు.

## జీతాలు అందక ఆందోళనలో ఉద్యోగులు -సీపీఐ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** 6వ తేదీ వచ్చినా ఉపాధ్యాయులకు జీతాలు అందక ఆందోళనకు గురవుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం విస్మరిస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రతి నెల జీతాల కొరకు ఆందోళనలతో ఉద్యమాలు చేసి అలసి పోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు 1వ తేదీననే జీతాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి నాన్పుడు ధోరణి చేస్తుందని అన్నారు. 6వ తేదీ వచ్చిన జీతాలు చెల్లించలేదంటే ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించినట్లేనని అన్నారు. ఇప్పటికైనా జగన్ ఓటమిని చూసి నేర్చుకోవాలని అన్నారు. ఉద్యోగులను విస్మరిస్తే వారి పక్షాన సీపీఎం ఉద్యమాలకు సిద్ధమవుతుందని గుర్తు చేశారు.

# పేద కళాకారులకు అండగా ఉంటా : మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్



ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ వెంకటేష్

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:** పేద కళాకారులకు అండగా ఉంటానని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. సోమవారం అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రంగస్థల నటుడు సామ్యూల్ కుటుంబానికి రూ.30వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడతూ రాబోయే కాలంలో పేద వృద్ధ కళాకారులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. తన నటన గాత్రంలో ప్రేక్షకులను మెప్పించే శామ్యూల్ అనారోగ్యానికి గురికావడం దురదుష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, సహాయ కార్యదర్శి రాజారత్నం పాల్గొన్నారు.

# రోడ్డును పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



రోడ్డును పరిశీలిస్తున్న రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**నంద్యాల పట్టణంలోని దేవనగర్‌లో గత డిసెంబర్‌లో జరిగిన మున్సిపల్ సమావేశంలో అనుమతి పొందిన రోడ్డును రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పరిశీలించారు. కౌన్సిలర్లు, ప్రజలు ఇక్కడ రోడ్డు వేయడం ద్వారా చాలామంది ఇళ్లు పోతాయని ఆ రోడ్డు కాకుండా దాని పక్కనే ఇంకొక రోడ్డు వేయడానికి అవకాశం ఉందని వాల్మీకి మహర్షి గుడి పక్కన స్థలం ఉందని ఈవిషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చారు. అనంతరం అక్కడ ప్రజలతో మాట్లాడుతూ త్వరలో ఈ రోడ్డు సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. కౌన్సిలర్లు జైనాబి, మహబూబ్‌వలి, మాజీ కౌన్సిలర్ దస్తగిరి, వేణు, చాబోలు ఇలియాస్ అక్బర్, సాయిరాం, సాయినాథ్, బాబు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# చేనేత రంగాన్ని ప్రోత్సహించండి: జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** చేనేత ఉత్పత్తుల కొనుగోలు ద్వారా చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష విజ్ఞప్తి చేశారు. సోమవారం సునయన ఆడిటోరియం వద్ద చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు చేనేత కో-ఆపరేటివ్‌సొసైటీకి సంబంధించిన చేనేత వస్త్రాలు కలిగిన సంచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. వాహనంలో ఉన్న పట్టుచీరలు, ఇతర చేనేత ఉత్పత్తులను కలెక్టర్ తిలకించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ప్రజలు చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి చేనేత కార్మికులకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేతజౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజారావు, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్‌వో వెంకటనారాయణమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పట్టుచీరను పరిశీలిస్తున్న కలెక్టర్

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 5,15, 000 చెక్కులను సోమవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బాదిత కుటుంబాలకు అందజేశారు. తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె బాదిత కుటుంబాలకు చెక్కులను అందజేయ డం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులందరూ ముఖ్యమంత్రి చం ద్ర బాబునాయుడుకు, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు కృతజ్ఞతలు తెలియజేశారు. సిరివెళ్ల మండలం ఎర్రగుంట్ల ఆదిలక్ష్మికి 63 వేల రూపాయలు, ఆళ్లగడ్డ టౌన్ మిద్దె నడిపి హుస్సేన్‌కు రూ.2.02 లక్షలు, రుద్రవరం మండలం ముత్తలూరు సంఘ పుల్ల య్యకు రూ. 1.39 లక్షలు, చాగలమర్రి నజీరా కు రూ. 30 వేలు, ఆళ్లగడ్డ అమరావతి విజయకుమారికి రూ. 80 వేలు అందజేశారు.

# నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించిన మంత్రి బి.సి



నూతన బస్సు సర్వీసులను ప్రారంభిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లెలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని రెండు నూతన ఏపీఎస్ఆర్టీసీ బస్సు సర్వీసులను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారంనాడు బస్టాండు ఆవరణంలో వారు చేతులమీదుగా బస్సు సర్వీసులను ప్రారంభించడం జరిగింది. ఈ నూతన బస్సుల్లో 1 సూపర్ లగ్జరీ బస్సు కాగా రెండవది ఎక్స్‌ప్రెస్ సర్వీసు అని మంత్రికి తెలియజేశారు. ముఖ్యంగా బనగానపల్లె నుంచి నిత్యం హైదరాబాద్‌కు వెల్లే ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో ఈ సూపర్ లగ్జరీ సర్వీసును హైదరాబాద్, బనగానపల్లె మధ్య నడపనున్నారు. ఎక్స్‌ప్రెఎస్ సర్వీసును బనగానపల్లె తిరుపతి మధ్య నడపాలని భావించగా బనగానపల్లె నుంచి శ్రీశైలంకు వెల్లే భక్తులు ఎక్కువ సంఖ్యలో ఉన్న నేపథ్యంలో బనగానపల్లె శ్రీశైలం నడిపితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆర్టీసీ అధికారులకు మంత్రి బి.సి సూచించారు. ఈ సందర్భంగా బస్టాండు ప్రాంతాన్ని మంత్రి పరిశీలించి బస్టాండు ఆవరణం అపరిశుభ్రంగా ఉండటంపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్టాండు ఆవరణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# కార్పోరేషన్ ద్వారా యువతి, యువకులకు స్వయం ఉపాధి



కరువ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న రామకృష్ణ

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** కురుమ,కరుబ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ద్వార చదువుకున్న యువతి, యువకులకు స్వయం ఉపాధి శిక్షణ ద్వార ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని కురుమ. కరుబ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కురమ రామకృష్ణ అన్నారు. సోమవారం విజయవాడలోని గొల్లపూడి ప్రాంతంలో ఉన్న బీసీ భవన్ ఆవరణంలో కురుమ కరుబ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గా అధికారుల సమక్షంలో అధికారికంగా ప్రమాణా స్వీకారం చేశారు. సోమవారం నుంచి రాష్ట్ర డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేషన్ ద్వార కురుబ కుల ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. యువతకు. యువకులకు ఉపాధి కల్పించడంలో ప్రధాన భూమిక పోషిస్తానన్నారు. గొర్రెల పెంపకం, ఉన్ని పరిశ్రమ అభివృద్ధికి ఇతర పారంపర్య వృత్తులకు పునాది వేసేలా పథకాలను అమలు చేసే దిశగా కృషి చేస్తాన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రుణాలు. ఉపాధి కార్యక్రమాలు కురవ కులస్థులకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, క రువ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గజ్జెహాళ్లి గ్రామ వాల్మికి విగ్రహం స్టీల్ గ్రిల్ కు రూ.50 వేల విరాళం



**చిప్పగిరి,మేజర్ న్యూస్ :** హొలగుంద మండలం గజ్జె హళ్లి గ్రామంలో నిర్మించిన వాల్మికి దేవాలయం నకు స్టీల్ గ్రిల్ వేయటకు గ్రామస్థులు ఎమ్మెల్యే విరుపాక్షిని సంప్రదించగా వెంటనే ఎమ్మెల్యే తన వంతుగా 50 వేల రూపాయలు విరాళం అందించి తన దాతృత్వాన్ని మరోసారి నిరూపించుకున్నారు. సోమవారం గజ్జె హల్లి గ్రామ ప్రజలు,వాల్మికి భక్తులు గ్రామంలో ఉన్న వాల్మికి విగ్రహం చుట్టూ ఎటువంటి ప్రహరీ లేకపోవడంతో స్టీల్ తో విగ్రహానికి రక్షణగా గ్రిల్ నిర్మించాలని తలంచి విరాళం కోరగా ఎమ్మెల్యే విరుపాక్షి తనదైన శైలిలో విరాళం అందించి గ్రామ ప్రజలు మన్ననలు పొందారు. కార్యక్రమంలో బుసినే వెంకటేష్, షఫీవుల్లా,గిరి పాల్గొన్నారు.

# ఆరికేర గ్రామంలో ప్రజలకు దుపట్లు పంపిణీ

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు మండలం అరికేర గ్రామంలో గ్రామ సర్పంచ్ కుప్పగల్లు నాగరాజు గ్రామంలో ప్రజలు చలికి పడుతున్న ఇబ్బందులు గుర్తించి చలి తీవ్రత దినదినాన పెరుగుతుందని గ్రహించి ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలో ప్రజలు చలి వలన ఇబ్బంది పడుతున్న విషయం గ్రహించి స్వచ్ఛంద సంస్థ ల ద్వారా దుప్పట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ కురువ లక్ష్మీనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, కురువ శేషప్ప, కామవరం వీరేష్,గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు



# వర్చ్యువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ పనులను పూర్తి చేయాలి



పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జనవరి 8వతేదీలోపు వర్చ్యువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష డీఈవోను ఆదేశించారు. సోమవారం సుంకేసుల రోడ్డులో ఉన్నటువంట మున్సిపల్ కౌన్సిల్ హాల్‌పైన వర్చ్యువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు కోసం జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 9న రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంతి వర్చ్యువల్ ఇంటరాక్టివ్ క్లాస్ రూమ్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కావునా పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు నగర పాలక సంస కమిషనర్ ఎస్.రవీంద్రబాబు, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్‌పాల్, ఆర్అండ్‌బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.